**అపకారానికి ప్రతిగా ఉపకారం చేయడం అన్నంత సులభమూ కాదు; ఆచరణ సాధ్యమూ కాదు. లక్ష అవరోధాలు. పగ తీర్చుకొనగోరడం సహజం. అదీ సాధ్యంకాదు. చిత్రమే, మరి!**

వీరడు తన చేతికర్ర మార్చి ఆర్నెల్లయింది.

తన సర్వస్వమైన తాతపోయి ఆరు మాసాలయింది. అంతకుముందటి కర్ర చిన్నగా సన్నగా ఉండేది. ఆ తర్వాత కర్ర చెయ్యెత్తు ఎదిగింది; చేతినిండా అచ్చింది. వీరడి శరీరం ఈ ఆరు మాసాల్లో మళ్ళ వీరుడికి మళ్ళే బలంగా ఊరింది.

ఆర్నెల్లకు ముందు — వీరడు పలచగాను, బలంగాను కాక మధ్యరకంగా ఉండేవాడు. ఈ మధ్యనే — కండ పెరిగింది; గుండె ఎదిగింది. కండ పెరగడం అందరూ గమనించిందే. గుండె ఎదగడం ఎవరూ ఎరగంది.

వీరడి గుండె ఉక్కు గుండె అని రెండు వారాల క్రితమే రుజువయింది.

ఏదాది కోడెపై లంఘించిన చిరుతపులి పైకి దూకి, ఎడంచేత్తో దాని మెడకాయ

# పై చేయి

నదిమిపట్టి, కుడిచేతి దుడ్డుకర్రతో దాని డొక్కలో బలంగా పొట్లు పొడిచి పొడిచి ప్రాణాలు తీశాడు.

చిరుతపులి వీరడి ఎడమచేతిని తన ముందు కాళ్ళ గోళ్ళతో గీకీ గీకీ బాగా గాయపరిచింది.

వీరడు ఆస్పత్రిలో చికిత్సపొంది ఊరి కొచ్చాడు.

వచ్చినవాడు వచ్చినట్టే తిరిగి బయల్దేరాడు, ఎవరితోనో ఓ రెండు మాటలు మాట్లాడి.

గజం గజం ఎడంగా అంగలు పడుతున్నాయి. మనిషి అప్పటికప్పుడే ఉగ్రుడయ్యాడు. ఊరు దాటాడు.

పొలాలనుండి వస్తున్న మనుషులు వీరడి ఆవేశానికి విస్తుపోయారు.

"ఎప్పు డొచ్చావన్నా? ఎలా ఉండన్నా?" అని అడగలేక నోళ్ళు వెళ్ళబెట్టుకున్నారు.

వీరడి నడకలో మార్పులేదు.

గగన వీధిలో మేఘాలు తమ బలగాన్ని పెంపు చేసుకుంటున్నాయి. గాలి ఉధృతంగా వీవసాగింది. ధూళి విస్తృతంగా రేగసాగింది.

వీరడు సుడిగాలిలా వెళ్ళుతున్నాడు.

శరీరంలో రుధిరం ప్రతీకార వాంఛతో కుతకుత మంటూంది. ప్రత్యణువు 'ప్రతీకారం, ప్రతీకారం' అని హెచ్చరిస్తూంది.

"ఆకారంలో మానవుడు."

"అంతర్యంలో దానవుడు."

"మనిషి గొప్ప."

"మనసు దిబ్బ."

వీరడు ఆవేశ పడుతున్నాడు.

మనిషిలో మంచి అనేది ఏ కోశాన్నయినా ఇసుమంత ఉంటే చాలు, వక్రగతులు పడుతుంటే అడ్డుకాలు వేస్తుంది.

అవసానదశలో తాత చెప్పిన మాటలు గుర్తుకొస్తున్నాయి.

"మనిషి ప్రపంచములో అంతా తనే చేస్తున్నట్టనుకుంటాడు. దేవుడి దయలేంది ఏందేం సేత్తాడు?"

తాత చెప్పింది వీరడికి వేదాంతంలా తోచింది.

"లచ్చి నీతో తొలి రాత్రే కులికింది. మలి రాత్రి రాకముందే నూతిలో పడి చచ్చింది. లోకం నీ మగతనాన్ని సంకించింది."

గతాన్ని తలపించడంలో తాత ఉద్దేశమేమిటో అవగతం కాలేదు.

"లచ్చి ఉత్తమురాలు. మానం పోయాక పాన మెందు కనుకుంది.

"మూడేండ్లుగా ఈ రాస్యం నా గొంతులో విషంలా ఇరుక్కుంది. కక్కలేక మింగలేక యమ యాతన పడ్డా. పాన తీపికి అంతా భరించాను."

'ఏమ, తాతా, అదు?" అంతా అర్థమయి అడిగాడు పిడికిలి బిగబట్టి వీరడు.

"ఏమయితేనేంరా! పరాయిదాన్ని తొబుట్టువనుకోని మనిషి ఎంత గొప్పోడయినా తుచ్ఛుడే; సింహార రామిరెడ్డి ఆళ్ళ కడుపున సెడపుట్టాడు."

"సింహార రామిరెడ్డి" అంటున్న వీరడి పండ్లు పటపట లాడాయి.

"మనుష్యులతో దూరంగా ఉండు, నాయనా!" తాత చివరి మాట.

తాత పోయాకే వీరడిలో తీవ్ర పరివర్తన కలిగింది.

ఆర్నెల్లుగా వేయి కళ్ళతో కాసు క్కూర్చున్న అవకాశం రానేవచ్చింది.

"సింహార రామిరెడ్డి అత్తారింటించి భార్యను తీసుకొత్తున్నాట్ట!"

"నన్ను గాయపరచినట్టే గాయపరుత్తా."

"ఆ బాధ రుచి సూపిత్తా."

"బంగారమంటి అవకాసం. ఇంతకన్నా మంచి సమయం సిక్కుతుందా?"

పిల్లవాడు ఇసుక తిన్నెలపై దొర్లుతున్నట్లు వీరడి మస్తిష్కంలో ఆలోచనలు దొర్లుతున్నాయి.

ఆవేశంలో ఆలోచనల బలంతో అంగలు

**బి. ఆగరాజు**


ఉచితము! ఉచితము! ఉచితము!!

## తెల్లమచ్చలు

చిరకాలం వాడి చూడబడి సుప్రసిద్ధమైన మా ఔషధం "స్విత్ర మోచన్" ఒంటిమీద తెల్లమచ్చలను తొలగించి చర్మమునకు అసలు చాయను ఇచ్చును. వేలకొలది ఇతర రోగులవలె మీరును మా ఆయుర్వేద ఔషధములు వాడి మేలు పొందవచ్చును. ప్రచారం కొరకు 1000 మంది రోగులకు 1 బుడ్డి ఉచితం. మందుకొరకు వ్రాయండి. జబ్బు యొక్క పూర్తి వివరములు ఇవ్వండి.

**KAMALA PHARMACY No. 125,**
**P.O. Katri Sarai (Gaya)**

## జపాన్ పాకెట్ రేడియో

జపాన్‌చే కనుగొనబడిన పాకెట్ రేడియో. పెద్ద రేడియోవలె పలుకుతుంది. అన్ని ట్రాన్సిస్టర్లు లాక్ స్పీకర్సు గ్యారంటీ. జపాన్ తయారీ



మీరు నడుస్తూ సంగీతం వినండి. ప్రపంచంలో ప్రతి స్టేషను సాధికంగా వినబడేటట్టు గ్యారంటీ ఇవ్వబడినది. పాడడానికి, వినడానికి హాజరుగ సప్లయి చేయబడుతుంది. టార్చి సెల్సుతో పనిచేస్తుంది. చిన్నది. తేలికైనది. 3 సంవత్సరముల గ్యారంటీ. నం ఆర్ ఆర్ 88 రు. 35— వి. పి. పి. చార్జీలు రు. 4— రేడియోకు కేసు రు. 5—

**SULEKHA TRADERS (WAP.—88)**
**BEAT No. 13, ALIGARH.**





# పైచేయి

వేస్తున్న వీరడు పొద్దుపోయింది గాని, దోవ నడిచింది గాని ఎంతో తెలుసుకోలేకపోయాడు.

కాలం పంపిన ఆహ్వాన మందుకొని చీకటి పయనమై వస్తూంది.

వీరడి దృష్టి బాటమీదికి మళ్ళింది. బాట మధ్యన రెండెడ్లబండి ఆగి ఉంది. ఆ బండిని చూచీ చూడ్డంతో రాంరెడ్డి చిందొరదేనని గుర్తించాడు. ఒక్క పరుగునపోయి బండివాడ్ని కర్రతో వేయబోయాడు. బండివాడప్పటికే స్పృహ తప్పి పడిఉన్నాడు.

"ఎవరో?"

వీరని చూపులు నలువైపుల తిరిగాయి.

అంతలో ఓ స్త్రీ అర్తనాదం.

వీరడు వదిలిన తూపులా ఆవైపు దూసుకు పోయాడు.

అకాశంలో అప్పుడప్పుడే ప్రత్యక్షమవుతున్న నక్షత్రాలు మబ్బు తెరల్లోంచి తొంగిచూస్తున్నాయి.

అదొక శివాలయం.

తరతరాలనాటి చిహ్నం—

శిథిలాలయం—

వీరడు శివాలయం ముందుకు పోయి లోపలికి చూశాడు.

ఎవడో రాక్షసుడు!

అప్సరసను బలవంతం చేస్తున్నాడు. సందేహ మెందుకు? రామిరెడ్డి భార్యే.

తానె సెయ్యి పట్టాలనుకున్నాడు.

'దొంగ వెధవలకు నగల మోజు పోయింది. సొగసు సూసిన కన్ను సెదిరిపోయింది. దేవుడు మంచి సాస్తి సేశాడు. నా కన్నాయం సేత్తాడా ఈడు?' అనుకున్నాడు వీరడు.

ఆవేశంలో మనిషికి పాప పుణ్యాలతో ప్రమేయం ఉండదు. ప్రతీకార విషయంలో మరింత తెగించి వ్యవహరిస్తాడు. కాని దైవం బలీయమని గ్రహిస్తే తన తలపులకు స్వస్తి వచనం పలుకుతాడు.

ప్రస్తుతం వీరడి విషయంలో అదే జరిగింది. తన దారి తాను పోబోయాడు.

మనసులో మంచికీ, చెడుకూ మధ్యన సంఘర్షణ మొదలయింది.

"సిందొర రామిరెడ్డి కన్నాయం జరుగుతుందని గ్రహించి ఆలయం తట్టు ఎందు కెల్లినట్టు?"

"ఔను. ఎందు కెల్లినట్టు?"

"ఒక అబలకు జరిగే మానభంగం సూసి ఆనందించడానికా?"

"కాదు, ఆదుకోడానికి."

"మరి తిరిగి పోతున్నా వేం?"

"........"

"తాత సెప్పిన మాట గ్యాపకముందా?"

"పరాయిదాన్ని తోబుట్టు వనుకోవాలన్నాడు."

"తోబుట్టువు మానం కాపాడే ధర్మం నీది కాదా?"

"ఆలోసించే యాళ కాదు."

"ఏగిరపడు."

వీరడి ఆంతర్యంలో మంచికే పైచేయి అయ్యింది.

రెప్పపాటులో వీరడు శివాలయంముందు ప్రత్యక్షమయ్యాడు.

ఇందాక లేని ద్వారపాలకుడు ( తోడు దొంగ ) తారసపడ్డాడు.

చావు పిలిచింది గావును!

వీరడి దుడ్డుగర్ర నిలువుగా లేచి బలువుగా విరుచుకపడ్డది. "అబ్బా!" అని మూలుగుతూ తుమ్మ మొద్దులా నేల కొరిగాడు తోడుదొంగ.

వీరడు లోపలికి దూకాడు.

"ఓడురా ఆడు?" సదరు దొంగ భీకరంగా అరిచాడు.

ధరణి వణికిపోయింది.

చిందొర భార్య చేయి వదిలి వీరడిమీదికి కొండలా కదిలివస్తున్నాడు.

వాని పేరు తెలియదు.

కొండడనే అనుకుంటే!

మీసాలు పిడికెడు పిడికెడున్నాయి; కనుగుడ్లు చింత నిప్పుల్లా ఉన్నాయి; భయంకరాకారం.

వీరడు కర్రనెత్తి కొండడి తలమీదికి వేశాడు.

కొండడు ఒడుపుతో కర్ర వడిసి పట్టుకున్నాడు. కర్రనొడి పెట్టగా వీరడి చేతుల్కి పట్టు తప్పాయి.

కొండడు కర్రను విసిరేసి మల్లయుద్ధానికి సిద్ధమయ్యాడు.

ఇరువురూ బాగా పెనుగులాడుతున్నారు. వీలు చూసుకొని ముష్టి పోట్లు పొడుచుకుంటున్నారు. పొట్టేండ్లకు మల్లే తలలు గుద్దుకుంటున్నారు. తగిలే దెబ్బలకు ఒకరొకరు బొబ్బలు పెడుతున్నారు. దిశలు ప్రతిధ్వనిస్తున్నాయి. కిందా మీదా పడుతున్నారు. కాసేపు వీరడు కిందపడి అవస్థ పడుతున్నాడు. మరి కాసేపు కొండడు.

ఇంతలో రామిరెడ్డి భార్య భర్త కట్లు విప్పింది.

రామిరెడ్డి అక్కడే పడిఉన్న కర్ర నందుకున్నాడు.

కొండడు వీరడ్ని కింద పడద్రోసి పీక నులుముతున్నాడు.

రామిరెడ్డి కొండడి పైకి కర్ర ఎత్తాడు.

కొండడది గమనించినట్టున్నాడు.

శ్రీ

చిత్రం—బి. కళ (చేకిశెట్టిపాలెం)



కఱ్ఱ దురుసుగా వచ్చి పడేలోగా కొండడు క్రింది కయ్యాడు.

"అమ్మా" అంటూ వీరడు తల పట్టుకొని పక్కకు దొర్లిపడ్డాడు.

రామిరెడ్డి మరోసారి కొండడిమీదికి కఱ్ఱ ఎత్తాడు.

వాడు "బ్రతుకు జీవుడా" అని కాళ్ళకు బుద్ధి జెప్పాడు.

ఎత్తిన కఱ్ఱను రామిరెడ్డి ద్వారం తట్టు విసిరి కొట్టాడు.

వచ్చిన పామును చావగొట్టినట్లు ద్వారంవద్ద స్పృహతప్పి పడిఉన్న తోడు దొంగకు తగిలింది.

"వీరిగా!" అంటూ రామిరెడ్డి వీరడ్ని తన ఒడిలోనికి చేర్చుకున్నాడు.

ఆ కంఠంలో పశ్చాత్తాపమూ, కృతజ్ఞతా సమ్మిళితమై ధ్వనించాయి.

వీరడి ముఖంలో సోదరి తుల్యయగు చిందొర భార్య మానధనాన్ని నిక్షేపంలా సురక్షితపరచిన అమందానందరేఖ మందహాసంగా వెలిగింది.

"వీరిగా, నిన్ని జన్మలో మరువలేను. నీ ఋణం ఏ విధంగానూ తీర్చుకోలేను. నామూలంగానే నీ......" అంటూండగా వీరడి హస్తం రామిరెడ్డి నోటి కడ్డు వచ్చింది.

"దొరా! నాకంతా తెలుసు. ఇదిప్పుడెందుకు? మీ కాపురం సల్లగ సాగితే చాలు. దేవుడీ తీరు..." మాట పూర్తి కాకముందే వీరడికి మారేళ్ళు నిండుకున్నాయి.

ఆకాశంలో మబ్బులు మాయమయ్యాయి. ★